102163

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 96 * హైదరాబాద్ 1965 ఏప్రిల్, 13 మంగళవారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

కావలెను

మా కార్యాలయములో పనిచేయుటకు అనుభవము గల కంపోజిటర్లు కావలయును. యోగ్యతనుబట్టి వేతనం నిర్ణయించబడును. దరఖాస్తులు ఈ క్రింది చిరునామాకు పంపవలయును.

మేనేజర్

గోలకొండ పత్రిక, బషీర్‌బాగ్, హైదరాబాద్.

పిటిషనర్ దరఖాస్తు ట్రిబ్యునల్‌చే కొట్టివేత

హైదరాబాద్, ఏప్రిల్ 12

ఎన్నికల పిటిషన్ విచారణ సందర్భంగా క్రాసుపరీక్షలో ముఖ్యమంత్రి శ్రీ కాసులబ్రహ్మానందరెడ్డి "బి.డి.ఓ. తహశీల్దారును నేను నిరోధించలేదు" అని చెప్పడము తన హక్కును అధికారాన్ని వదులుకున్నట్లు అర్థంవచ్చేట్లు ప్రకటించడము కానేరదని నేడు ట్రిబ్యునల్ న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి అభిప్రాయము వెల్లడించారు. పిటిషనర్ శ్రీ సి హెచ్. సుబ్బారావు తరపున న్యాయవాది బి.డి.ఓ. తహశీల్దారిల వ్యవహారానికెదురైన ప్రభుత్వ ఫముల్ల డాక్యుమెంట్లు కోర్టులో హాజరుపరచాలని పెట్టుకున్న దరఖాస్తును న్యాయమూర్తి నేడు త్రోసిపుచ్చారు. ఈ కేసులో బి.డి.ఓ. ప్రముఖ సాక్షి.

గుజరాత్‌లో పాక్ ఆగడంపై భద్రతా సంఘానికి ఇండియా లేఖ

పాకిస్తాన్‌కుకూడా నిరసనపత్రం: దురాక్రమణదారుల్ని తిప్పికొట్టడానికి అవసర చర్యలు

భారత సేవక్ సమాజ్:

1952 నుండి 3కోట్ల 25 లక్షలు గ్రాంట్లు పొంది లెక్కలేచెప్పని సంస్థ

న్యూఢిల్లీ, ఏప్రిల్

భారత సేవక సమాజ్ సంస్థ భారత ప్రభుత్వంనుండి గ్రాంట్లు తీసుకోడం ప్రారంభించినప్పటినుండి ఈనాటి వరకూ ఏసంవత్సరానికి నికరమైన ఆర్థిక పరిస్థితిని వెల్లడిస్తూ లెక్కలు తయారు చేయనే లేదట.

లోకసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికలో కీడి విషయం వెల్లడించబడింది.

భారత సేవక సమాజ్ 1952 లో స్థాపించబడింది. 1955 నుండి అది నిర్మాణాలను కంట్రాక్టు తీసుకోవడం ప్రారంభించింది. సమాజ్ అధ్యక్షుల నిర్మాణవిభాగం 1953నుండి పని చేస్తున్నది.

భారత సేవక సమాజ్‌కు కేంద్రం ఇచ్చిన గ్రాంట్లు మొత్తం రు3కోట్ల 30 లక్షలవరకూ ఉంది. 1952నుండి 1965 వరకూ రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన గ్రాంట్లు మరో 98 లక్షల దాకా ఉన్నాయి.

కేంద్ర ఫండ్స్ రూల్స్ 149 (3)సెక్షన్ ప్రకారం ఆడిట్ చేయబడిన లెక్కలు చూపనిదే ఇకపై భారత సేవక సమాజ్‌కు ఎట్టి గ్రాంట్లు ఇవ్వరాదని ప్లానింగ్ కమిషన్, విద్యాశాఖ, సమాచారశాఖ భారత సేవక సమాజ్ నుండి లెక్కలు రాబట్టాలని పబ్లిక్ అకౌంట్స్‌కమిటీ నివేదికలో సూచించబడింది.

మొత్తం ఇప్పటిదాకా లెక్కలు తయారు చేసి చూపించడానికి ఆరు మాసాల వ్యవధి ఇవ్వవచ్చునని సిఫారసు చేశారు.

కార్పొరేషన్‌లకు ఇతోధికంగా ఆర్థిక సహాయం

కార్పొరేషన్ మేయర్ల కమిటి చేసిన నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

అఖిల భారత మేయర్ల కౌన్సిల్ కార్యాచరణ కమిటి సమావేశం నిన్నటితో ఇక్కడ ముగిసింది. పురపాలక సంఘాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం చర్యతీసుకోవాలని ఈ కమిటీ అభ్యర్థించింది.

పురపాలకసంఘప్రాంతంలోని పాఠశాలల, అంటువ్యాధుల అనువత్రుల ప్రసూతి చికిత్సాలయాల ఖర్చులను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని కూడా ఈ కమిటీ కోరింది.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు తమ భవనాలపై మున్సిపల్ పన్నులు తెల్లించి కార్పొరేషన్ ఉద్యోగులకు అదనపు కరువుభత్యం ఇచ్చేందుకు సహాయపడవలసిందని ఈ కమిటీవారు కోరారు.

ఈ సమావేశములో బొంబాయి, మద్రాస్, హైదరాబాద్, గ్వాలియర్ ఢిల్లీ మేయర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్సవాలన్నింటిలోనూ ఢిల్లీలోనయితే ప్రధాని తర్వాత, రాష్ట్రాల్లోనయితే ముఖ్యమంత్రి తరువాత మేయర్లకు స్థానముండాలని నేడు మేయర్లు ప్రధాన మంత్రికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పిస్తున్నారు.

హేగ్‌లో "స్థానిక స్వపరిపాలన" పై జరగబోయే అంతర్జాతీయమహాసభలకు నలుగురు ప్రతినిధులను పంపించాలని ఈసమావేశం నిర్ణయించింది.

జర్నలిస్టేతర ఉద్యోగులకు తాత్కాలిక సహాయం

గత సంవత్సరం మే మొదటి తేదీనుండి అమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

వార్తా పత్రికలలో పనిచేసే జర్నలిస్టేతర ఉద్యోగులు వార్తాపత్రికల అయా తరగతులబట్టి రు. 5నుండి రు. 15వరకు 1964మే నెల మొదటి తేదీ నుండి తాత్కాలిక సహాయాన్ని పొందుతారు.

జర్నలిస్టేతర ఉద్యోగుల వేతనబోర్డు తాత్కాలిక సహాయాన్నిగూర్చి చేసిన సిఫారసుల ప్రభుత్వం ఆమోదించినట్టుల వేరు లోకసభలో వెల్లడిచేయబడింది. కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య దీనికి సంబంధించిన ప్రకటనను లోకసభకు అందజేశారు.

ఈ తాత్కాలిక సహాయం రు. 750 నెలసరి వేతనం పొందేవారి వరకు లభిస్తుంది. ఈ వేతనబోర్డులో సభ్యుడయినట్టి ఒకరు ప్రస్తుతం డిటెన్షన్‌లో ఉన్నాడని అతనిని విడుదల చేయించడము ద్వారా బోర్డు సవ్యంగా చేయుటకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? అని హోమి దాజీ ప్రశ్నించాడు. అతను ప్రాతినిధ్యం వహించే యూనియన్‌ను మరో ప్రతినిధిని నామినేట్ చేయవలసినదిగా ప్రభుత్వం కోరినదని కార్మికమంత్రి మంత్రి శ్రీ సంజీవయ్య తెలిపారు.

ఆస్ట్రేలియానుండి ఆరు బేకరీలు విరాళం

కానాబెరా, ఏప్రిల్ 12

కొలంబో పథకంక్రింద ఆస్ట్రేలియా భారతదేశానికి 2 న్నర లక్షల పౌండ్ల విలువచేసే ఆరు ఆటోమాటిక్ బేకరీయంత్రాలను కానుక ఇవ్వనున్నది. ఈవిషయాన్ని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పి ఏం. హాస్లక్ వెల్లడించాడు.

ఈబేకరీలు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఎర్నాకులం, అహ్మదాబాద్‌లలో ఏర్పాటు చేయబడుతాయి.



భారతదేశములోని కెనడా హైకమిషనర్ రోనాల్డు మిషనర్ 11వ తేదీన నగరానికి వచ్చారు. ఆయన రాష్ట్రీయ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిని ఇతర అధికారులను కలిసినప్పటి చిత్రం.

గౌతమీనదిలో పడవలు మునిగి 16 గురి మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 12

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం సమీపాన గోదావరి నదిపాయ అయిన గౌతమీనదిలో ఈవేళ రెండు లోడ్లు మునిగిన ప్రమాదములు 16గురు యాత్రికులు చనిపోయారు. వారిలో 10 మంది స్త్రీలు, నల్గురు పిల్లలు ఉన్నారు.

నదిలో పడిపోయిన మిగిలినవారిని కాపాడే ప్రయత్నాలు చేయబడుతున్నాయి.

రెండుపడవలను గడకర్రలతో కట్టి శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్సవము చూడవెళ్ళే యాత్రికులను తోపెల్లి అను గ్రామము నుండి వాడపల్లి అను గ్రామానికి నదిని దాటవస్తుండగా మధ్యలో పడవలకట్టువీడి మునిగిపోయినట్లు తెలుస్తున్నది.

భారత సందర్శనకు జపాన్ ప్రధానికి ఆహ్వానం

టోకియో, ఏప్రిల్ 12

టోకియోలోని భారత రాయబారి బ్రిజ్‌మోహన్ త్యాగ్జీ నేడు జపాన్ ప్రధాని ఇసాకుసాటోను కలసి భారతదేశాన్ని సందర్శించవలసినదిగా భారత ప్రధాని పంపిన ఆహ్వానాన్ని అందించారు.

శ్రీ త్యాగ్జీ జపాన్ ప్రధాని సాటోతో ఇరువది నిమిషాలసేపు ఉభయదేశాలకు ప్రయోజనకరమయిన అంశాల చర్చించారు. జపాన్ ప్రధాని ఉభయదేశాల సాన్నిహిత్యము అన్ని రంగాలలో పెరుగాలని కాంక్షించారు.

ఛాంబ్, ఝూంగర్ రంగాల్లో ఆర్గురు పాకిస్తానీల మృతి

రెండుదినాలలో 28సార్లు యుద్ధవిరమణ రేఖ ఉల్లంఘనలు

జమ్ము, ఏప్రిల్ 2

గత రెండుదినాలుగా ఛాంబ్, ఝూంగర్ రంగాల్లో పాకిస్తానీయులు సరిహద్దులుదాటివచ్చి భారతీయ గస్తీదళంతో సంఘర్షణలకు కారకులయిన సంఘటనల్లో ఆర్గురుపాకిస్తానీలు మరణించారని అధికారిక్యా తెలిసింది.

పాకిస్తానీయులు 28సార్లు యుద్ధ విరమణరేఖను ఉల్లంఘించారు. సమితి పరిశీలకులకు దీనిపై ఆక్షేపణలు తెలుపబడ్డాయి. పాకిస్తానీయులు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చి భారతగస్తీదళాలపై కాల్పులు సాగించడం సమితి పరిశీలకులు కూడా చూశారు.

ఛాంబ్ రంగంలో ఒక గ్రామస్తుని పాకిస్తానీయులు తమవెంట ఎత్తుకొని వెళ్ళారు.

ఆర్.టి.సి. బస్సు క్రింద పడి ఇరువురు మృతి

ఖమ్మం, ఏప్రిల్ 12

హైదరాబాద్ రాజమండ్రి రోడ్డుపై కొణిజర్ల గ్రామంలో ఆర్.టి.సి. ఎక్స్‌ప్రెస్ బస్సుక్రిందికి వచ్చి 25 సంవత్సరాల యువతి అమె 8 నెలల శిశువు మరణించారు. బస్సుడ్రైవరును గ్రామస్తులు కొట్టారు. ఆతను చికిత్సకయి ఆస్పత్రిలో చేర్చబడినాడు. డ్రైవరును పోలీసులు అరెస్టుచేశారు.

మహబూబాబాద్ లోకసభాస్థానానికై ఏడుగురి నామినేషన్లు

హైదరాబాద్, ఏప్రిల్ 12

శ్రీ మధుసూదనరావు మృతి వల్ల లోకసభకు మహబూబాబాద్ నియోజకవర్గం నుండి జరుగవలసినన ఉపఎన్నికలో పోటీకయి ఏడుగురు నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో నిర్బంధములో ఉన్న అతివాద కమ్యూనిస్టు ఒకరు. నామినేషనులు దాఖలు చేసినవారు వీరు: ఓంకార్, టి. లక్ష్మారెడ్డి (అతివాదులు), ఆర్. సురేందర్ రెడ్డి, ఆర్. వీరయ్య(కాం), కె. నరసింహారెడ్డి, పి. దామోదరరెడ్డి, కె. కన్నయ్య (స్వతంత్రులు) పోలింగ్ మే 9న జరుగుతుంది. ఉపసంహరణలకు ఆఖరుగడువు ఏప్రిల్ 17.

వేమూరు ఉపఎన్నిక

శ్రీ కల్లూరి చంద్రమౌళి రాజీనామావల్ల రాష్ట్రశాసనసభకు జరుగవలసివచ్చిన వేమూరు నియోజకవర్గ ఉపఎన్నికలో ముగ్గురు పోటీ చేస్తున్నారు. శ్రీ వై. సూర్యనారాయణ అను అభ్యర్థి ఉపసంహరించుకోగా రంగంలో మిగిలినవారువీరు: శరణురామస్వామిచౌదరి (కాం), జి. జోసెఫ్ (మితవాదకమ్యూనిస్టు), వై. వెంకటరావు (స్వతంత్రి).

పాకిస్తాన్‌చాకితొలగిస్తేనే చర్చలు సాధ్యమని ప్రధాని శ్రీ శాస్త్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

గుజరాత్‌లోని కచ్-సింధు సరిహద్దులు దాటివచ్చి పాకిస్తానీ దళాలు కవ్వింపు దాడులు సైనిక దురాక్రమణలు సాగించిన వివరాలన్నీ పేర్కొంటూ ఈఆగడాన్ని భద్రతా సంఘాధ్యక్షుని దృష్టికితెస్తూ భారత ప్రభుత్వం ఒక లేఖ అందజేసింది. ఈ దాడులు 1960 నాటి ఇండో-పాక్ సరిహద్దు ఒప్పందానికి ఉల్లంఘనలని ఆలేఖలో స్పష్టపరుపబడింది. భద్రతా సంఘ సభ్యులందరికీ ఈలేఖను చూపాల్సిందిగా భారత ప్రభుత్వం కోరింది.

భారత హైకమిషనర్ ద్వారా తీవ్ర నిరసన పత్రం కూడా పాకిస్తాన్ ప్రభుత్వానికి అందజేయబడింది. ఉభయదేశాల మధ్య అలజడి వాతావరణం కల్పించే లక్ష్యంతో కావాలని ఈఆగడానికి పాకిస్తాన్ తలపడినట్లు అందు పేర్కొన్నారు.

కంజర్‌కోట ప్రాంతపు సంఘటనలనుగురించి మొదట అధికారుల స్థాయిలోను తర్వాత మంత్రుల స్థాయిలోను సమాలోచనలు జరుపుదామనిపాకిస్తాన్ ప్రభుత్వం 10వ తేదీన తమ హైకమిషనర్ ద్వారా భారత ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆమోదిస్తున్నదని అయితే ఇంతవరకూ రాకముందు ఫిబ్రవరి 18న, మార్చి11న ఇదే ప్రతిపాదన భారత ప్రభుత్వం చేసినప్పుడు పాకిస్తాన్ ఆమోదించి ఉంటే ఎంతో బాగుండేదని పాకిస్తాన్ గుర్తించాలని నేడు లోకసభలో హోం మంత్రి శ్రీ జి.ఎల్. నందా ప్రకటించారు.

ప్రధాని స్పష్టీకరణ

కంజర్‌కోట ప్రాంతంలో పాకిస్తానీ చౌకీని ఖాళీ చేసిముదే ఈ చర్చలు మొదలై భారత ప్రభుత్వం పాకిస్తాన్ చౌకీని ఖాళీచేయించే చర్యలకు పూనుకోరాదన్న షరతు విధించబడ్డట్లయితే చౌకీ ఖాళీఅయిన తర్వాతనే చర్చలు సాధ్యమౌతాయని ప్రధాని శ్రీలాల్ బహదూర్ శాస్త్రి జోక్యంతీసుకొని స్పష్టపరిచారు. కాలవ్యవధి, ఇతర పరిస్థితులు అన్నీ ఆలోచించి పాక్ చౌకీని ఖాళీచేయించేందుకు అవసర చర్యలు తీసుకుంటామనికూడా డాలోహియా ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు. సర్దార్ చౌకీపై పాకిస్తాన్ దళాలు దాడిచేసినప్పుడు అమెరికా ఆయుధాలు వాడినవిషయం తక్షణమే అమెరికా ప్రభుత్వంతో వ్యవహరించబడుతుందని అమెరికా రాయబారి బౌల్స్ తనకు కలువగా భారత ప్రజల తీవ్ర దృక్పథాన్ని తెలియజేశానని శ్రీ శాస్త్రి శ్రీ జెనర్జీ ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడించారు.

మధ్యస్థంగా శాల్పులు

10వ తేదీన పాక్ దళాలు పారద్రోలిన తరువాత భారీ ఘర్షణ లేమీ లేవుగాని ఈఉదయం సర్దార్ చౌకీ పరిసరాల్లో కొన్ని శాల్పులు శబ్దాన్ని వేల్పుళ్ళు జరిగినట్లు నేడు శ్రీ నందా లోకసభలో తెలిపారు. పరిస్థితి అధీనంలోనే ఉందన్నారు. భారత సైన్యం ఏప్రిల్ 10న సర్దార్ చౌకీని తిరిగి స్వాధీనం చేసుకుంది.

దాడికై జరిగిన కుట్ర

సర్దార్ చౌకీపై దాడికి మార్చి 2వ వారములోనే పథకాలు వేసుకొని పాకిస్తాన్ అధికారులు సేనల్ని మోహరి పరచేసి ఏప్రిల్ 7న అసలు దాడికి ఉత్తర్వులిచ్చినట్లుపట్టుబడిన నల్గురు పాకిస్తానీ సైనిక ఖయిదీల వల్ల తెలియవచ్చిందని శ్రీ నందా లోకసభలో వివరించారు. భారతదళాలు చూపిన ధైర్యస్థయిర్యాల్ని ఆయన అభినందించారు. పాకిస్తాన్ నుండి నష్టపరిహారము కోరబడుతున్నట్లు కూడా ఆయన చెప్పారు.

నష్టపోయిన భారతీయుల కుటుంబాలకు తగు ఆర్థిక తదితర సహాయము కల్పించబడుతుందని శ్రీ నందా హామీ ఇచ్చారు.

ఈ పోరాటములో నల్గురు భారత పోలీసులు చనిపోయారు. 5 గురు గాయపడ్డారు. 19మంది కనిపించడం లేదు.

అవసర చర్యలు

పాకిస్తాన్ మనసరిహద్దులలో జరుపుతున్న దాడులవల్ల ఉత్పన్నమయిన పరిస్థితి ప్రభుత్వంబాగా గ్రహించే ఉన్నదని మనదేశపు ప్రాంతీయ సంఘటితశక్తిని పరిపోషించుటకయి పోలీస్ సిబ్బందికి అవసరమైన సైనిక సహాయము ఇవ్వబడుతుందని హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో పేర్కొన్నారు.

నిర్బంధంలో వున్న పార్లమెంటు సభ్యులకు వోటింగ్ సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

పార్లమెంటులోని స్టాండింగ్ కమిటీలకుజరిగే ఎన్నికలలో తమ వోటును పోస్టుద్వారా వినియోగించుకొనేందుకు నిర్బంధంలోవున్న సభ్యులను అనుమతించే విషయాన్ని తాను పరిశీలించగలనని నేడు లోకసభలో సభాపతి శ్రీ పటుకుంసింగు తెప్పారు.

నిర్బంధంలో వున్న సభ్యులు సెలవు మంజూరుకై పెట్టుకొన్న అప్లికేషన్లనువిచారించే సమయంలో ఈ అంశం లోకసభలో దృష్టికి తీసుకరాబడింది.

నిర్బంధంలో వున్నవారికి ప్రశ్నపత్రాలు పంపించబడ్డాయని వారు వాటికి సమాధానాలు ఇచ్చారని ఇలాంటి సౌకర్యం సన్నెందు చేయబడిన సభ్యుడు శ్రీ మధు లిమాయేకుకలిగించబడలేదని, దీంతో ఆ సభ్యులు పార్లమెంటు సర్వీసులో వున్నట్లు స్పష్టమవుతూ వుందని అలాంటప్పుడు వారికి మిగతా సౌకర్యాలు కూడా ఎందుకు కలిగించకూడదని శ్రీ హెచ్. వి. కామత్ అడిగారు.

అస్సాం తూర్పుపాకిస్తాన్ సరిహద్దులయి పాక్ సైన్యం కేంద్రీకరించబడుతున్నదనే పత్రికావార్తలను ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెస్తూ సరిహద్దుల రక్షణకు ఎట్టిచర్యలు తీసుకొనబడుతున్నాయో తెలుసుకొనగోరారు.

పాకిస్తాన్ సైన్యాలు అమెరికన్ ఆయుధ సామగ్రిని వాడుతున్నాయా అన్న వాసుదేవన్ నాయర్ ప్రశ్నకు రక్షణమంత్రి చ్యవన్ సమాధానమిస్తూ కూచ్‌బీహార్ విభాగంలో అమెరికన్ ఆయుధ సామగ్రిని పాకిస్తాన్ వాడిన నిదర్శనాలు ఏమీ కాశ్మీరు యుద్ధవిరమణ రేఖ మరియు కచ్ సరిహద్దులో అమెరికన్ ఆయుధాలు వాడబడుతున్నవని భారతప్రభుత్వము యుద్ధ క్షేత్రస్థితి దృష్టికి ఈ అంశాన్ని తీసుకువస్తున్నదని చెప్పారు. పోరాటవిరమణ బద్దంధము పై సీరాతడి ఆరకముందే మరోవైపు పాకిస్తాన్ సరిహద్దుల ఉల్లంఘిస్తున్నదని, పాకిస్తాన్ సైనికుల ఎదుర్కొనడానికి ప్రభుత్వము నిర్ణయించినదా లేదా తాము తెలుసుకొనగోరుతున్నామని హేంబారువా ప్రశ్నించారు.

పాకిస్తాన్ దురాక్రమణను నిరోధించుటకు అవసరచర్యలు తీసుకొనబడుతాయని నందా తెలిపారు.

కాబినెట్ అత్యవసర పరిస్థితి సమితితో ప్రధాని చర్చలు

కచ్ ప్రాంతంలో పరిస్థితిపై ఈ వేళ ప్రధాని శ్రీ శాస్త్రి కేంద్రమంత్రిమండలి అత్యవసర పరిస్థితి సమితితో చర్చించారు. లోకసభ సమావేశానికి ముందే ఈచర్చలు సాగాయి. పాయింత్రము ప్రధాని రక్షణమంత్రి విదేశాంగమంత్రి కలిశారు. హోంశాఖ పార్లమెంటు సలహా సంఘం సమావేశములో పలువురు పాకిస్తాన్ అమెరికా అయుధాలు వాడినందుకు ప్రపంచదేశాల్లో అలజడి తేవాలని హోం మంత్రికి సూచించారు. కచ్ సరిహద్దుల్లో సాయుధ చౌకీలు ఏర్పాటు చేస్తున్నామని శ్రీ నందా వివరించారు.

అస్సాం సరిహద్దులో పాక్ దళాల కేంద్రీకరణ

గౌహతి, ఏప్రిల్ 12

అస్సాం - తూర్పు పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతములోని గోల్పారా - ధుబారి విభాగంలో 150 మైళ్ళపొడుగునా పాకిస్తాన్ తన సైనిక దళాలను స్థానిక పోలీసులను పెద్దయెత్తున సమకూరుస్తూ వుందని, కరీంగంజ్ విభాగములో స్తబ్ధత వ్యాపించివున్న ఈసందర్భంలో పాకిస్తాన్ చర్య ఆందోళనకరముగా వుందని అధికారిక్యా తెలుస్తూ వుంది.

గోల్పారా - ధుబారి విభాగంలోని సరిహద్దు పొడగునా పాకిస్తాన్ సైనికులు కందకాలు తవ్వి బంకర్‌లను నిర్మిస్తున్నారని, ఒకప్పుడు దట్టముగా చెట్లతో నిండి అడవిలావున్న ప్రదేశాన్ని ప్రస్తుతం సైనిక దళాల కోసం మైదానంలా మార్చివేశారని ఆ ప్రాంతాన్ని సందర్శించిన పి టి. ఐ, విలేఖరి తెలుపుతున్నాడు.

రియోడిజనేరియో, ఏప్రిల్ 12

రియో రాష్ట్రంలో రూగేఅను స్టేషన్ సమీపాన ఒక ప్రయాణికుల రైలు ఒకలక్కుతో ఢీకొన్న ప్రమాదమందు 20 మంది చనిపోయారు, 70 మంది గాయపడ్డారు.

ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయగోష్ఠిని లక్సెట్టిపేటలో 8వ తేదీన రాష్ట్రఇరిగేషన్ మంత్రి శ్రీ ఎన్. సుబ్బారెడ్డి ప్రారంభించారు. రిబెనూనే మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షతవహించారు. చిత్రములో ఎగ్జిబిషన్ ద్వారం కూడా చూడవచ్చును. (వార్త నిన్నటి పత్రికలో ప్రచురితం).

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

1965 ఏప్రిల్ 12

29-3-1965నాటి నం 1282గల స్థాయీ సంఘ తీర్మానాన్ని అనుసరించి, 29-3-65నాటి రివెన్యూ-అక్కౌంటు కమిటీ నం. 74 తీర్మానాన్ని అనుసరించి, స్థాయీసంఘ సభ్యులు నల్గురి కోరికనుసరించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955సెక్షన్ 88(హెచ్)ప్రకార కార్పొరేషన్ అత్యవసర సర్వసభ్య సమావేశం 1965 ఏప్రిల్ 20వ తేదీ మంగళవారం సాయంత్రం 3గంటలకు దారుష్షఫాలోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరుగును. అక్కౌంటులన్ను విధి పు వసూళ్ళను 1-4-1965నుండి నిలిపివేసి ఆసిబ్బందికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడానికి సంబంధించిన 27-3-65నాటి జి. ఓ. ఎం నం. 346 ఎం. ఏ. పరిశీలించుకుంటుంది.

కార్యదర్శి

ఈద్ ముబారక్

10వ సంయుక్త వారం

మహత్తర వినోదాన్నిచ్చే చిత్రం.

జోహార్ ఫిల్మ్స్ వారి:

జోహార్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, ఐ.యస్. జోహార్, నిమి, సోనియా సహని.

దర్శకత్వం: ఐ. యస్. జోహార్

సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్ - హైదరాబాద్

అంజలి - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

ఈద్ ముబారక్

6వ సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్:

చిత్రలేఖ

(ఈస్ట్‌మన్ కలర్)

తా: అశోక్‌కుమార్, మీనాకుమారి ప్రదీప్‌కుమార్, మెహమూద్, సూతన భారతి.

దర్శకత్వం: కేదార్ శర్మ. సంగీతం: రోషన్.

నారంగ్ - హైదరాబాద్

మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

ఈద్ ముబారక్

2వ వారం

టోక్యో బై నైట్

(మానవ స్వర్గధామం)

(వయోజనులకు మాత్రమే)

(టెక్నికలర్) * (తోహోస్కోప్)

ప్యాలెస్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

ఆకర్షణీయమైన సైడ్‌రీల్స్ తప్పక చూడండి.

"డేంజరస్ ఈజ్ మై బిజినెస్"

(కలర్‌లో 2 రీళ్ళు)

—హన్స్ పిక్చర్స్ రిలీజ్

చాంద్ర విశ్వావసు సం॥ చైత్ర శుద్ధ ద్వాదశి ఉ 8-42 పూర్వ ఫల్గుని ప 1-56 రా వ 8-51 మొ: 10-28 వరకు అనంగ త్రయోదశి-మేష సంక్రమణం (శాలివాహన శకము: 28-1-1887) 18-4-1965 మంగళవారము

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

18-4-1965 మంగళవారము

కంజర్‌కోట కాల్పులు

—:o:—

గుజరాత్‌లోని కంజర్ కోట ప్రాంతములో పాకిస్తాన్ సైనికులు

రెండురోజులనుండి కాల్పులు జరుపడములేదు. అంతమాత్రాన గుజరాత్ - పాకిస్తాన్ సరిహద్దులో ప్రశాంత పరిస్థితులు యేర్పడినవని విశ్వసించడానికి వీలులేదు. కంజర్‌కోట కాల్పులలో పట్టుబడిన నలుగురు పాకిస్తాన్ సైనికులు తెలిపిన వివరాల ప్రకారము పాకిస్తాన్ చాల రోజులనుండి యుద్ధ ప్రయత్నాలను ప్రారంభించినదని స్పష్టమగుచున్నది; కంజర్‌కోట ప్రాంతములో దాడిచేయడానికి పాకిస్తాన్ చాల జాగ్రత్తగా పథకమును రూపొందించినది. మార్చి నెలలోనే కరాచీనుండి సైనిక దళాల కదలిక మొదలయినదట; ఏప్రిల్ నెల యెనిమిదవ తేదీనాటికే కంజర్‌కోట ప్రాంతములో మూడువేల సైనికులను పాకిస్తాన్ మోహరించినది. టాంకులు, శతఘ్నులు, మోర్టార్లు మొదలయిన అత్యాధునిక అమెరికన్ ఆయుధాల సహాయముతో పాకిస్తాన్ సైనిక దళాలు మన సరిహద్దు పోలీసుల మీద దాడిజరిపినవి. సాధారణముగా పోలీసులు కాపలా కాసెడి సరిహద్దు ప్రాంతములో పాకిస్తాన్ ప్రభుత్వము మూడు వేల సైనికులను మోహరించినది; యిది మామూలు విషయముకాదు. చాల తక్కువ సంఖ్యలో ఉన్న మన సరిహద్దు పోలీసులు ప్రాణాలకు తెగించి యెంత వీరోచితముగా యెదురు దెబ్బతీసినప్పటికిని సైనిక దళాలను యెదుర్కొనడము సాధ్యముకాదు, కచ్ ప్రాంతములో రెండు మూడు చోట్ల పాకిస్తాన్ సైనికులు మన సరిహద్దులలోనికి వొచ్చుకొని వచ్చినట్లు స్థావరాలను యేర్పరచుకొన్నట్లు తెలియుచున్నది. పాకిస్తాన్ సైనిక దళాలను యెర్కొనడానికి భారత ప్రభుత్వము గూడ కంజర్‌కోట ప్రాంతములో మన సైనిక దళాలను కేంద్రీకరించిన తరువాత యిప్పటివరకు కాల్పులు జరుగలేదు; యిక కాల్పులు జరుగవని చెప్పలేము.

రెండురోజుల క్రిందట కలకత్తాలో మాట్లాడుచు దేశ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించినట్లు కంజర్‌కోట కాల్పులు చాల తీవ్రమైనవి; శ్రీ నందా పేర్కొన్నట్లు ఒక కంజర్ కోట ప్రాంతమేగాదు మన సరిహద్దులన్నీ తీవ్రమైన పరిస్థితినే యెదుర్కొంటున్నవి; పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరుపని రోజులేదు; సరిహద్దు సంఘటనలు సంభవించని దినములేవు. అస్సాములో, పశ్చిమ బెంగాల్‌లో, గుజరాత్‌లో, పంజాబ్‌లో, కాశ్మీరులో ప్రతవొంచోట పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పూనుకొంటున్నది. కంజర్ కోట ప్రాంతములో దాడిచేయుమని తమ సైనికులకు ఆజ్ఞలను పంపుచునే మరొకవైపున పాకిస్తాన్ సైనికాధికారులు భారత ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులకు సిద్ధమయినారు, అడుగడుగున పాకిస్తాన్ చర్యలలో మోసము, కుట్ర, కపటము కనబడుచున్నవి. తనకు అనువైన ప్రదేశాన్ని అనుకూలమైన సమయాన్ని చూచుకొని పాకిస్తాన్ దాడిజరిపేవరకు భారత ప్రభుత్వము అలసత్వము వహించి కూర్చొనడము మంచిదికాదు. సంఖ్యలోను ఆయుధాలలోను వ్యూహములోను యెక్కువ బలము కలిగిన పాకిస్తాన్ సైనికులను యెదిరించి మొన్న కంజరుకోటలో మన పోలీసులు యెంతో మంది ప్రాణాలను కోల్పోవలసివచ్చినది.

అందువలన భారత ప్రభుత్వము సరిహద్దుల పొడవున పోలీసులకు బదులు యిక సైనికులనే కేంద్రీకరించడము ఉత్తమమైన పద్ధతి; యిక ఒక్క నిమిషము గూడ పాకిస్తాన్‌ను విశ్వసించడానికి వీలులేదు. పశ్చిమ బెంగాల్, అస్సాం సరిహద్దు ప్రాంతాలనుండి వచ్చుచున్న వార్తలు హృదయ విదారకముగా నున్నవి. మన సరిహద్దు గ్రామాలలోనికి పాకిస్తాన్ సైనికులు సాయుధులై జొరబడి బందిపోటు దొంగలవలె కొల్లగొట్టుచున్నారట; పాకిస్తాన్ సైనికుల దయాదాక్షిణ్యాల మీద బ్రతుకవలసిన దుస్థితి యేర్పడినదని మన సరిహద్దుల గ్రామాలవారు దుఃఖించుచున్నటు విశ్వసనీయమైన వార్తలు కలవి. ప్రతి క్షణము భయాందోళనముతో, అనిశ్చిత పరిస్థితిలో మన సరిహద్దు ప్రజలు బ్రతుకులను యీడ్వడము విషాదకరమైన విషయమని చెప్పక తప్పదు. పాకిస్తాన్ సైనిక దాడుల బారినుండి మన సరిహద్దులను, సరిహద్దు ప్రజలను రక్షించడానికి భారత ప్రభుత్వము వెంటనే పటిష్ఠమైన చర్యలను తీసుకొనవలసి యుండును.

—:—

డాక్టర్ దేశ్‌ముఖ్‌కు లోకసభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

గత శనివారం గుండెపోటువల్ల మరణించిన మాజీ కేంద్ర మంత్రి డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్‌కు లోకసభ నేడు శ్రద్ధాంజలి సమర్పించింది.

ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి స్పీకర్ హుకుమ్‌సింగ్ వివిధ ప్రతిపక్షాల నాయకులు డా॥ దేశ్‌ముఖు రైతులు మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమానికయి చాలా కృషి చేశారని నివాళులర్పించారు. సభ డా॥ దేశ్‌ముఖు ఆత్మశాంతికయి ఒక నిముషం మౌనాన్ని పాటించింది.

డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖు లోకసభ పురాతన సభ్యుడని రైతు నాయకుడని రైతుల అభివృద్ధికి తీసుకొనబడిన ప్రతిచర్యను సమర్థించాడని లాల్ బహద్దర్ శాస్త్రి పేర్కొన్నారు. దేశ్‌ముఖు పలువిద్యా సంస్థలకు తోడ్పడినారన్నారు.

ప్రొఫెసర్ ఎన్. జి. రంగా (స్వతంత్ర) ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ (కమ్యూ) ఎస్. ఎస్. ద్వివేది (పి.ఎస్.పి) రామచంద్రబారె (జనసంఘం) మనిరామ్ బఘ్రి (ఎస్. ఎస్. పి) డా॥ యం యస్. అణే (ఇం) దేశ్‌ముఖు సేవల ప్రశంసించారు. స్పీకర్ హుకుమ్‌సింగ్ మాట్లాడుతూ గొప్ప దేశభక్తుని కోల్పోయామని దేశముఖు ఉత్తమ పార్లమెంటేరియన్ అనిజాతీయ వాది అని ప్రశంసించారు.

—....

యెల్లారెడ్డిలో ఉత్సవం

యెల్లారెడ్డి, ఏప్రిల్ 12

యెల్లారెడ్డిలో ఈనెల 10న ప్రారంభమైన శ్రీరామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు 16 వ తేదీవరకు జరుగనున్నవి. శ్రీ సిద్ధి గంగారాం గుప్త ఆధ్వర్యములో ఈ కార్యక్రమాలు జరుగుతున్నవి. రథోత్సవము వేడలకు అన్నదానము, కుస్తీపోటీలు హరికథా కాలక్షేపం మొదలగు కార్యక్రమాలు ఈ ఉత్సవాల సందర్భంలో ఏర్పాటు చేయబడినవి.

కార్మిక సంక్షేమ కేంద్రాలు

ఫిబ్రవరినెల సమీక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 12

ఆజంజాహీ మిల్లు, ముషీరాబాదు, సికింద్రాబాదు, సనత్‌నగర్, వరంగల్, నిజామాబాదు, కాగజ్‌నగర్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణంలోని వివిధ కార్యకలాపాలలో ఈ నెలలో అభివృద్ధి కనిపించింది.

ఆజంజాహీ సంక్షేమ కేంద్రంలో ఇండోర్ ఆటలలో సగటున 111మంది అవుట్‌డోర్ ఆటలలో 126 మంది రోజూ పాల్గొంటూండేవారు. కార్మికుల ప్రయోజనాన్ని ఉద్దేశిస్తూ ఆరోగ్య పారిశుద్ధ్యవిషయాలపై 8తరగతులు నిర్వహింపబడ్డాయి 595మంది స్త్రీలు ఈకేంద్రం కుట్టు విభాగంలో 877 దుస్తులను కుట్టి పరోక్షంగా రూ. 1850ల లాభాన్ని కలిగించినవారయ్యారు.

ముషీరాబాదులో వివిధ క్రీడలకు మొత్తం 13,780 మంది కార్మికులు హాజరయ్యారు. కబడ్డీ పోటీలుకూడా నిర్వహింపబడ్డాయి. కుట్టు విభాగానికి 1,104మంది స్త్రీలు హాజరయ్యారు. వీరి 2750 దుస్తులు కుట్టి తద్వారా, రూ.1755ల లాభాన్ని కలిగించినవారయ్యారు.

సీతాఫల్‌మండీలో నాలుగు సాంస్కృతిక ప్రదర్శనలు, ఒక సినిమా ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. సనత్‌నగర్ సంక్షేమకేంద్రంలో వాలీబాలు, ఫుట్‌బాలుపోటీలు నిర్వహించబడ్డాయి వరంగల్లులోని కేంద్రంలో వ్యాసరచన విషయి పరిజ్ఞానంపై పారిశ్రామిక కార్మికులకు పోటీలు ఏర్పాటుచేయబడ్డాయి. నర్సరీ పాఠశాలకు హాజరయ్యే బాలబాలికలకు పాలు పంచిపెట్టడం జరిగింది.

నిజామాబాదు కేంద్రంలో నాలుగు సంగీత కార్యక్రమాలతోపాటు ఎనిమిది సినిమా ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. విజయవాడలోని కార్మిక సంక్షేమ కేంద్రంలోని హెల్తు విజిటర్లు గర్భిణీస్త్రీల కేసులకు, ప్రసూతి కేసులకు హాజరయ్యారు. గుంటూరులోని కేంద్రంలో ఏర్పాటుచేయబడిన కుట్టు పని, అల్లిక టైలరింగు మొదలయిన వాటితోపాటు గృహజ్ఞానశాస్త్రంలో తరగతులు ఏర్పాటు చేయబడ్డాయి.

—:—

పంజాబ్ విశ్వవిద్యాలయపు 23 మంది ఉద్యోగుల అరెస్టు

చండీఘర్, ఏప్రిల్ 12

నిషేధాజ్ఞల ఉల్లంఘించి యూనివర్సిటీ ఆవరణలో ప్రదర్శనల జరిపినందుకు సమ్మె చేస్తున్న 23 మంది పంజాబు విశ్వవిద్యాలయ ఉద్యోగులు అరెస్టుచేయబడినారు. వీరిలో కొందరిపై ప్రభుత్వ ఉద్యోగుల కర్తవ్యనిర్వహణకు ఆటంకము కలిగించినటులు నేరం ఆరోపింపబడింది. ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళు రువ్వారట. యీ రాళ్లుతగిలి కొందరు పోలీస్ ఉద్యోగులకు గాయాలు తగిలినవి. ఒక పోలీసు జీపు లిడ్ స్కిన్ పగిలింది.

చదువుతోపాటు సంపాదనావకాశం

—హైదరాబాద్ వెటర్నరీ కళాశాలలో

హైదరాబాద్, ఏప్రిల్ 12

వ్యవసాయ విద్యా ప్రగతిని సత్వరపరచే ఒక పథకము ఆంధ్రప్రదేశ్ పశువైద్య కళాశాలలో ముమ్మరముగా అమలుఅరుపబడుతున్నది. సొంతలాభంకోసం కోళ్ళను పెంచే విద్యార్థులకు సౌకర్యాలు కల్గించటము ద్వారా ఈ పనిచేయటం ద్వారా నేర్చుకోటానికి నేర్చుకొంటూనే సంపాదించుకోటానికి అవకాశాలు కల్గిస్తున్నది.

ఈ పథకం మొదట ఏడాది క్రితం తిరుపతి వెటర్నరీ కళాశాలలో విజయవంతంగా ప్రారంభించబడింది. సుమారు నలభైమంది విద్యార్థులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వీరికి ఒక్కొక్కరికి ఖర్చులుపోను 400 రూపాయలు లాభం వచ్చింది. అనిచెప్పటంకే ముఖ్య విషయము కోళ్ళ పరిశ్రమ గురించి ఈ విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభవం గడించటం. ఈ పరిశ్రమలో ఎదురయ్యే సమస్యలన్నిటినీ వారు బాగా ఆకళింపు చేసుకోగలిగారు. ఇది దీర్ఘకాలిక ప్రయోజనం. పట్టభద్రులు కాబోతున్న వీరికి అప్పుడే ఉద్యోగాలు ఇచ్చేవారు వెతుక్కొంటూవస్తున్నారు.

హైదరాబాద్‌లోని వెటర్నరీసైన్సు యానిమల్ హజ్బండరీ కాలేజీలో కొలదివారాలక్రిందటతిరుపతి ప్రయోగ విజయాన్ని ఆధారముగా తీసుకొని ఇలాంటి పథకానే ప్రారంభించారు. ఇందులో ఇరవైమంది ప్రవేశించారు. సంవత్సరం తరువాత ఈ వ్యాపారంలో ఏటా అయిదారు వందల రూపాయలు చొప్పున లాభం పొందగలమనుకొంటున్నారు.

హైదరాబాదు కోళ్ళ పరిశ్రమకు కాన్సస్ స్టేట్ యూనివర్సిటీ యు.ఎస్.ఏ ఐ.డి.కలిసి కోడిపిల్లలను తెప్పించుకోటానికి, వాటి ఆహారానికి, వాటి గూళ్ళ నిర్మాణానికి, తదితర సాధన సామగ్రికి 22,000 రూపాయలు సహాయము చేశాయి. కోళ్ళకు మేత, నీరు పెట్టటంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి శ్రీ పాల్, డా॥ సి.విజయశేఖర్ రెడ్డిగార్ల నాయకత్వాన ఒక చక్కని కోళ్ళగూడు నిర్మించారు. డా॥ రెడ్డి అమెరికాలో కోళ్ల పరిశ్రమ శాస్త్రములో పి.హెచ్.డి. డిగ్రీ పొందారు. ఈ పథకానికిగాను సుమారు 25,000 లెగ్గారన్ కోడిపిల్లలను తీసుకురావటం జరిగింది, (వీటిలో 1,000 పెట్టపిల్లలు, 1,500 మిశ్రమ జాతివి).

ఈ పథకానికి కోళ్ల పెంపకములో అభిరుచిగల్గినటువంటి ఆర్థిక సహాయం అవసరంఉన్న మూడవ సంవత్సరము చదువుకున్న ఇరవైమంది విద్యార్థులను ఎంచుకొన్నారు. వీరిని మూడు బృందాలుగా విభజించారు. వీరు నిత్యమూ కోడిపిల్లలను మేపటంలో, వాటికి కావలసిన ఇతర సదుపాయాలు చూడటంలో అవసరమైన మందులు వాడటంలో పనిచేస్తుంటారు. వేసవి సెలవుల్లో ఈ విద్యార్థులు వంతుల వారీగా ఈపని చేస్తుంటారు. అయిదు మాసాల అనంతరం పెట్టలు గుడ్లు పెట్టటం ప్రారంభించిన తరువాత ఈ గుడ్లను ఆ విద్యార్థులే అమ్ముతారు. అదే సమయంలో పులను వేరుచేసి మాంసానికి అమ్ముతారు. యిందుకు సంబంధించిన లెక్కలు, ఇతర రికార్డులు విద్యార్థులే చూచుకొంటుంటారు.

పథ్నాలుగు నెలల తరువాత అంటే వీరి చదువు పూర్తయ్యేనాటికి అన్ని కోళ్లనూ అమ్మటం జరుగుతుంది. కోడిపిల్లలు వాటి ఆహారము కొనటానికి అయిన మొత్తం పరికరాల అరుగు, తరుగులకు అయ్యే ఖర్చు తీసివేసి నికరలాభాన్ని ఈ ఇరవైమంది విద్యార్థులకు పంచుతారు. ఈమూపంగా వచ్చిన సొమ్ముతో మరుసటి సంవత్సరము కొత్తగా మూడవసంవత్సరికివచ్చిన విద్యార్థుల నుంచి మరి ఇరవైమందిని ఎంచుకొని ఈ కార్యక్రమం ప్రారంభిస్తారు. ఇలా ఏటేటా జరుగుతూనే ఉంటుంది.

ఈ దైనందిన కార్యక్రమమువల్ల విద్యార్థుల చదువులకు నష్టంవస్తుందా? "అలా జరుగదు" అని శ్రీ పాల్, డా॥ రెడ్డి ఇద్దరూ గట్టిగా చెప్పారు. విద్యార్థుల దైనందిన చదువుల కార్యక్రమములో ఈ పథకమూ ఒక భాగముగామారి తమే ఉంటుంది అన్నారు వారు.

తిరుపతిలో కొందరు చూపిన ఉత్సాహాన్ని ఈ అమెరికన్ నిపుణుడు ఎంతగానో మెచ్చుకొన్నాడు. అవిద్యార్థులు కోడి గుడ్లను తిరుపతి నుంచి మద్రాసుల్లో తీసుకుపోయి మార్కెట్‌లో అమ్మేవారు. వ్యవసాయ సరకుల అమ్మకానికి అంతకంటే మంచిమార్గం మరొకటి యేముంది? అన్నారాయన.

—:—

నాట్య విద్యాలయంలో ప్రత్యేకఉపన్యాసాలు

హైదరాబాదు, ఏప్రిల్ 12

"క్రమబద్ధమయిన పద్ధతులలో నాటకరంగం వర్ధిల్లడానికి పాశ్చాత్య దేశాలలో అధిక ప్రచారంలో వున్న 'రివర్‌ట్యా' థియేట్రనటి సుసంఘటితమైన శాశ్వత నాటక సమాజాలు యెంతో అవసరం. ప్రస్తుతం మనకు అటువంటి సమాజాలు లేవు నటులు, దర్శకుడు, రచయిత, సాంకేతిక కళాకారులు యావన్మందీ సమన్వితమై సహకారముతో పనిచేసే నాటక సమాజాలను శాశ్వత ప్రాతిపదికపైన ఏర్పరచుకుని, వాటిని ఉత్తమంగా నిర్వహించినప్పుడే మన నాటక కళకు సముజ్జ్వల భవిష్యత్తును సృష్టించిన వారమవుతాం" అని శ్రీ అబ్బూరి రామకృష్ణారావు ఇటీవల హైదరాబాదులోని నాట్యవిద్యాలయ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

తెలుగునాటక రంగం గురించి ప్రస్తావిస్తూ ఇదివరకు నటులను బట్టి పద్యాలు నాటకాలను అభిమానించేవారనీ, ఆ నటుల సంగీతం, అభినయం వారిని ముగ్ధులను చేసేవనీ, శ్రీ బళ్ళారి రాఘవ, శ్రీహరిప్రసాదరావు మొదలయినవారిని ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చునని అన్నారు శ్రీఅబ్బూరి ఈనాడు మంచి యువనటులు పౌరాణికులు వున్నప్పటికి నటులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి నాటకకళలో అనేకమయిన మార్పులు వచ్చాయి. ప్రజలకోరికలు పెంపొందాయి. వీటన్నిటిని చక్కగా సమన్వయ పరచడానికి శాశ్వత సమాజాలస్థాపన అని శ్రీ అబ్బూరి అభిప్రాయపడినారాయన.

రాష్ట్రంలో ఫిబ్రవరి వరకు 260 లక్షల మందికి మశూచి టీకాలు

హైదరాబాద్, ఏప్రిల్ 12

దేశములో ఉన్న ప్రజలందరికీ టీకాలువేసి మశూచి నిర్మూలనము చేయడము జాతీయ మశూచి వైద్య కార్యక్రమము లక్ష్యమని ఒక అధికార ప్రతినిధి స్పష్టీకరించారు.

ప్రతి రాష్ట్రములో 80 శాతము వరకు ప్రజలకు టీకాలు వేయాలనే ఉద్దేశ్యము ఆచరణలోకి వచ్చేవరకు అంతర్జాతీయముగా తయారవుతుంది. ఒక్కొక్కవ్యక్తికి కొన్నిచోట్ల 80 శాతము మంది టీకాలు వేసినా సంవత్సరము లోపున ఉన్న శిశువులకు దీనమంతా పొలాల్లో పనిచేసేరైతులున్న గ్రామాలలో కేవలము 80 శాతము వరకు టీకాలువేయగలుగుతున్నాము. దీనివల్ల ఆయా ప్రాంతాలలో టీకాలు వేయించుకొని ప్రజలు అంటు వ్యాధులను అరికట్టలేకపోతున్నారని ఆ అధికార ప్రతినిధి వివరించారు.

మశూచి నిర్మూలన ఉద్యమము కోసము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మూడో ప్రణాళికలో రూ. 78 లక్షలు కేటాయించింది. ఫిబ్రవరి 1965 వరకు ఆ మొత్తములో రూ. 67 లక్షలు ఖర్చు చేయబడ్డాయి. రాష్ట్రములో మొత్తము 260 లక్షల మందికి టీకాలు వేశారు.

చైనాలో విదేశ భాషల బోధన

తీవ్రతరంగా అమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

విదేశాలలో చైనా కార్యకలాపాలకు వినియోగించు కోటానికి గాను చైనాలో యువకులకు విదేశ భాషలను బోధించటానికై ప్రారంభించిన కార్యక్రమాన్ని పీకింగ్ ప్రభుత్వము విస్తృతపరచి తీవ్రముగా అమలు పరుస్తున్నది. విదేశాలలోని చైనీయుల వ్యవహారాల విచారణ సంఘము, పీకింగ్ పురపాలక సంఘములో విద్యాశాఖ సవట్టి ఆధ్వర్యంకింద పీకింగ్‌లో క్రిందటేడు విదేశీ భాషల పాఠశాల ఒకటి యేర్పాటు చేయబడింది. దీనిలో 250 మందికిపైగా విద్యార్థులు వివిధ విదేశీ భాషలలో ప్రస్తుతము శిక్షణ పొందుతున్నారు.

ఈ విధముగా విదేశ భాషల బోధనను విస్తృత పరచడమన్నది విదేశాలలో కార్యకలాపాలకు సన్నద్ధం కావడమేనని, చైనా వ్యవహారాలను గమనిస్తున్న పరిశీలకులు అంటున్నారు. విదేశాలలో చైనా కార్యకలాపాలు అదేశాల వారికి ఇంతవరకు ఏ విధముగానూ సమ్మతముగా లేవు.

విదేశాలలో చైనా పేరు ప్రతిష్ఠలు పెరిగాయనీ, విదేశీ సంబంధాలు అభివృద్ధి చెందాయనీ, అందువల్ల ఎక్కువమంది అనువాదకులూ, దుభాషీలూ అవసరమవుతారనీ చెప్పి, విదేశాలలో చైనీయుల వ్యవహారాల విచారణ సంఘాధ్యక్షుడు లియావో చెంగ్-ఫీ ఈ విధముగా విదేశ భాషల బోధనను విస్తృతపరచటాన్ని గురించి వివరించ ప్రయత్నించాడు.

విదేశ భాషలను బోధించటానికి చైనాలో వివిధ భాగాలలో స్థాపించబడిన పాఠశాలలలో పీకింగ్ పాఠశాలే ఇటీవల యేర్పాటు చేయబడింది క్రింద చెప్పబడ్డ స్థాపించబడినప్పటి నుంచీ దీన్ని క్రమక్రమముగా పటిష్ఠముచేసి, అనేక విధాల దీన్ని మెరుగుపరచారు. దీనిలో ఏడుగురు విదేశీ అధ్యాపకులున్నారు. దేశములో ఉన్నత విద్యాబోధన సంస్థలనుంచీ, శాఖల నుంచీ దీనికి చైనీయులుఅధ్యాపకులు చాలామందిని ఇదివరలే చేశారు.

విస్తృత పరచబడిన ఈ కొత్త పథకము కింద ఎక్కువ విదేశ భాషలను బోధిస్తారు. దీనిప్రకారము విద్యార్థి ప్రధానముగా ఎన్నిక చేసుకున్న భాషనే గాకుండా రెండో భాషను గూడా నేర్చుకోవలసి ఉంటుంది.

—:—

ఖింగల్లు వార్తలు

ఖింగల్లు, ఏప్రిల్ 12

ఖింగల్లుగ్రామంలో ఇటీవల ఏర్పాటైన కుటుంబనియంత్రణకు సంబంధించిన పుణ్యస్మరణ తరగతుల శిబిరానికి ఖింగల్లు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కె.ఆర్. గోవిందరెడ్డి ప్రారంభోత్సవముచేస్తూ ప్రజలతోడ్పాటులేదే కుటుంబనియంత్రణ పథకం జయప్రదం కాదన్న అభిప్రాయం వ్యక్తచేశారు. జనాభా పెరిగిపోవడంవల్ల దేశంలో పెక్కు కొత్తసమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు ఈ పథకంయొక్క ప్రాముఖ్యాన్ని గ్రామీణ ప్రజలకు వివరించాలనీ అయన శిబిరములో శిక్షణ పొందవచ్చినవారికి విజ్ఞప్తి చేశారు శిబిరం ప్రారంభోత్సవ సభకు శ్రీయుత హన్మంతరావు అధ్యక్షత వహించారు. డా॥ జి.అనంతరెడ్డి కుటుంబనియంత్రణ పద్ధతులను వివరించారు. కరపొందరు వందనసమర్పణతో కార్యక్రమము ముగిసినది.

పంచాయతీసమితి ఖింగల్లులో కమ్మరిపల్లి మరియు రౌటుపల్లి గ్రామాలు 1964-65 సంవత్సరపు పన్నుల డిమాండును నూటికి నూరుపాళ్ళు వసూలుచేసినవి. ఆ రెండు గ్రామాలను జిల్లా పన్నులవసూళ్ళ పోటీకింపుటకు నిశ్చయించుకున్నారు.

బంజారాలకు నాలుగో ప్రణాళికలో ఇతోధికంగా నిధులు

రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెల్లడి

వరంగల్, ఏప్రిల్ 12

బంజారా కొండజాతుల ప్రజల అభివృద్ధికోసం ఇంకాఎంతో శ్రమించవలసిన అవసరముందని, సంఘంలో వారు ఒక స్థాయికిరావాలని మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వి. పి నాయకు నిన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడికి 88 మైళ్ళదూరానవున్న నెక్కొండ గ్రామంలో జరుగుతున్న బంజారా మహాసభలకు వారు ప్రారంభోత్సవం చేశారు. బంజారా ప్రజలు ఆర్థికంగా, సాంఘికంగా ఎంతో వెనకబడివున్నారని, వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించి ముందుకు తీసుకరావలసిన అవసరముందని శ్రీనాయక్ అన్నారు.

ఈ మహాసభలకు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు బంజారాలు మిగతావారిమన్న జాతీయ ప్రజల అభివృద్ధికోసంమూడో ప్రణాళికలో కేటాయించిన నిధులకంటే నాలుగో ప్రణాళికలో మూడింతల నిధులు కేటాయించబడే ప్రతిపాదన వుందని ముఖ్యమంత్రి అన్నారు.

బంజారాలు వెనకబడిన తరగతి ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సదుపాయాలను వినియోగించుకొని తమ పిల్లలకు విద్యాయోగ్యతలు కల్పించవలసిందని, ప్రభుత్వం ఈ ప్రజకోసం కట్టించిన పాఠశాలలను, ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను, హాస్టళ్ళను, స్కూలర్ షిప్పులను సమర్థవంతంగా కృషి చేస్తుందని అయన చెప్పారు.

ఇద్దరు ముఖ్యమంత్రులకు స్వాగతం చెబుతూ అహ్వాన సంఘం చైర్మన్ రెవెన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి కొండజాతి విద్యార్థులకు మొత్తం 188 హాస్టళ్ళు వున్నాయని. వాటిలో 99 విద్యార్థులకు 84 విద్యార్థినులకని వెల్లడించారు.

—:—

సిద్దిపేట సమితి

హైదరాబాదు, ఏప్రిల్ 12

సిద్దిపేట బ్లాక్ సహకారవిస్తరణాధికారి శ్రీ టి. లక్ష్మణ్‌రావు తలాదిలా సందర్భంలో వీడ్కోలుసభ చేసేక సహకార సంఘావరణలో శ్రీ శ్రీ సి వి. రాజేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగినది. శ్రీయుతులు సిరాజుద్దీన్ చేసేక సంఘ కార్యదర్శి శ్రీ గుడు గౌరయ్య ప్రసంగిస్తూ సహకార రంగంలో లక్ష్మణ్‌రావు చేసిన సేవను ప్రశంసించారు.

—:—

నగరంలో నేడు

అమృతా టాకీస్ సికింద్రాబాదు వద్ద శ్రీరామనవమి ఉత్సవాలు ఉదయం 7-00 గంటలకు వేదపారాయణతో ప్రారంభమై. సాయంత్రం 9-30 గంటలకు కుప్పావీర రాఘవ గుప్త (తెనాలి) భాగవతార్ హరికథతో సమాప్తమగాగలవు. పగలు అభిషేకము. సాయంత్రం సుగమ సంగీతము మొదలగు కార్యక్రమములు కలవు.

చదువుతోపాటు సంపాదనావకాశం

రాష్ట్రంలో ఫిబ్రవరి వరకు 260 లక్షల మందికి మశూచి టీకాలు

27 వ సంయుక్త వారం

వి.ఎస్.ఫిల్మ్స్ వారి

రాజదాసు

అమర్ టాకీస్

చిక్కడపల్లి

ఆటలు: 1-30, 6-00, 9-30

16 వ వారం

అనుపమ ఫిల్మ్స్ వారి:

ఉయ్యాల జంపాల

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి చలం, సూర్యకాంతం, రమణారెడ్డి, మీనాకుమారి.

విజయలక్ష్మి - అమీర్‌పేట్

ఆటలు: 6-15, 9-30

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

12వ సంయుక్త వారం

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారి:

మంగమ్మ శపథం



తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజనాల, రాజశ్రీ.

బసంత్ - హైదరాబాద్

సెలెక్టు - లాలాగూడ

ఆటలు: 2-30, 6-00, 9-30

ఈద్ ముబారక్

4 వ సంయుక్త వారం

దారాసింగ్ యొక్క నటన మరియు రాక్ ఎన్ రోల్ ప్రదర్శనాన్ని చూచి ఆనందించండి

పింకి ఫిల్మ్స్:

షేర్ దిల్



తా: దారాసింగ్, ప్రదీప్ చౌదరి, జయంత్, మకీలాజాను భూపాలి, భగ్‌వాన్, ప్రపంచ ప్రఖ్యాత మల్లయుద్ధ నిపుణుడు. బిల్ రాబిన్‌సన్.

రచన, దర్శకత్వం: చాంద్. సంగీతం: సి. రాంచంద్ర

అశోక్ - హైదరాబాద్

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30 9-30

-జగత్ పిక్చర్స్ రిలీజ్.

రవాణా సౌలభ్యంలో మరొక మెట్టు

హేగ్, ఏప్రిల్ 12

రవాణాఅనేది ముఖ్యమైనఅంశం. ప్రైవేటురంగంలోను, ప్రభుత్వరంగములోను రవాణా ప్రాముఖ్యమును చెప్పనలవిగాదు. ఈ రవాణాలో రకరకాల వస్తువులను చేరవేయవలసి ఉంటుంది. ఒక్కమారు ఎంతో విలువైన సామాన్లను, అరువైన వస్తువులను ఒకచోటినుంచి మరొకచోటికి తీసుకెళ్ళవలసివుంటుంది. ఈ సందర్భాలలో వుపయోగించే 'స్పైరల్ రబ్బర్ హైడ్లర్‌లు' అనే కొత్త కన్వేయరు బెల్టులను డచ్‌కెమిస్టులు అంస్టర్‌డంలోని పెవిట్-శాబ్స్ కంపెనీవారు కనుగొన్నారు. రసాయనిక యంత్రాలు. ఎరువుల కర్మాగారాలు. గనులు, సిమెంటుపనులు, తదితర భారీ కర్మాగారాలలో ఈబెల్టు బాగా వినియోగపడుతుంది. ఈ బెల్టులను అమెరికా మినహాయించి, తతిమ్మాఅన్ని దేశాలకు త్వరలో ఎగుమతిచేయవచ్చు. ఇదే కంపెనీవారి కార్యాలయముకటిఅమెరికాలో వుంది.

నిర్మల్‌లో కార్మికుల సంఘసభలు

నిర్మల్, ఏప్రిల్ 12

నిర్మల్ పంచాయతీ కార్మికుల సంఘ సమావేశం ఈనెల 25న నిర్మల్‌లో జరుగనున్నది. శ్రీ గోపాల్ రెడ్డి సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. సమితి అధ్యక్షుడు శ్రీ యన్. నారాయణరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీరామచంద్రస్వామి ఉత్సవం

తూపరాన్, ఏప్రిల్ 12

చైత్ర బ॥ 1 శనివారం పర్యంతం తూపరాన్‌లో శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సవం జరుపబడుచున్నది. కార్యక్రమ వివరాలివి:-

శు॥ 12 మంగళవారం ఉదయము గరుడసేవ సాయంత్రం సదస్సు శు॥ 13 బుధవారం సాయంత్రం గరుడసేవ శు॥ 14 గురువారం సాయంత్రము శేషవాహనసేవ శు॥ 15 శుక్రవారం సాయంత్రం హంసవాహనసేవ రథోత్సవము శు॥ 16 శనివారం ఉదయం చక్రవరి సాయంత్రం అశ్వవాహన సేవ పుష్పయాగము ఏకాంతసేవ.

"బైశాఖీ మేలా" ఉత్సవాలు

గవర్నర్ పాల్గొనటం

హైదరాబాదు, ఏప్రిల్ 12

"బైశాఖీ మేలా" లాంటి ఉత్సవంలో పాల్గొనటం తనకు ఆనందదాయకముగా వుందని, వివిధ మతాల వారు వివిధ భాషలవారు పాల్గొనే ఈ ఉత్సవం ఆదర్శవంతంగా వుందని గవర్నర్ శ్రీ పట్టంథాను పిళ్ళై నిన్న ఇక్కడ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పంజాబ్ సభ వారు ఈ మేలాను ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ఏర్పాటు చేశారు. అంటనగరాల నుండి వేలాదిసంఖ్యల ప్రజలు ఈఉత్సవాలకు హాజరయ్యారు. సిలోన్‌లో భారత హైకమిషనర్‌గా నియమించబడ్డ శ్రీ భీమసేన్ సచార్ అధ్యక్షత వహించారు.

ఈమేలాకు గవర్నర్ శ్రీ సచార్, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి విశ్రేయగానే సభఅధ్యక్షుడు శ్రీ బి. యన్. దీవాన్, శ్రీ యుద్ధవీర్ ఇంకా యితరులు వారిని ఆహ్వానించారు.

గవర్నర్ ప్రారంభోపన్యాసంచేస్తూ హైదరాబాద్‌నగరం ఉత్తర- దక్షిణ ప్రాంతాలకు మధ్య కీలక స్థానముగా వుందని ఇక్కడ తెలుగు. ఉర్దూ. హిందీతో పాటు చాలాభాషలు మాట్లాడబడతాయని, ప్రతియేడు జరిపే యీ మేలా ప్రజలందరిని ఒకచోట చేరుస్తూ వుందని అన్నారు.

శ్రీ భీమ్‌సేన్ సచార్ ఉర్దూలో అధ్యక్షోపన్యాసం ఇస్తూ యిలాఅన్నారు. మూడేళ్ళతర్వాత హైదరాబాదుకి రావడం మళ్ళీ ఇక్కడిప్రజలను కలుసుకోడం హర్షదాయకంగా వుంది. ఈ మేలాను కేవలం వినోద కార్యక్రమం దృష్టితో చూడకుండా విశాల దృక్పథముతో చూడాలి. మనదేశం సువిశాలమైనది. ఇక్కడ కొల్లలుగాది ప్రజలు పుష్పగుచ్ఛములోని వివిధ్న రకాల పుష్పాలుగా వివిధ సౌరభాలతో విలసిల్లుతూ వున్నారు."

"ఈ బైశాఖీమేలా రైతుశ్రమించి పండించిన పంటలను తోసే సందర్భంలో ఆనంద సూచకంగా జరుగుతుంది. ఈ ఉత్సవం దేశప్రజలను కష్టించి పని చేయమని ఉద్బోధిస్తూ వుంది. దేశములోని ఆడ- మగ అందరూ విభేదాలు లేకుండా జన్మభూమికోసం శ్రమించి నిరంతరము అభివృద్ధికోసం పాటుపడాలి".

"మిలాప్" మ్యానేజింగ్ ఎడిటర్ శ్రీయుద్ధవీర్ అతిథులను ఆహ్వానించారు.

లలితకళా అకాడమీకి చెందిన కళాకారులు పంజాబు ప్రభుత్వము పంపించిన కళాకారులూ జానపద గీతాలతో ఈ ఉత్సవ సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమం మధ్యరాత్రివరకు వివిధనృత్య సంగీత నాటకాలతో సాగింది.

కీ. శే. రాజేంద్ర ప్రసాద్‌పై చలన చిత్ర నిర్మాణం

కేంద్ర ప్రభుత్వం కొంతమేరకు ఆర్థిక సహాయాన్నివ్వగలదు

పాట్నా, ఏప్రిల్ 12

భారత తొలి అధ్యక్షులు కీర్తిశేషులు డా॥ రాజేంద్ర ప్రసాదుపై చలన చిత్రాన్ని తీయదలచినవారికి ప్రభుత్వం కొంత ఆర్థిక సహాయాన్ని ఇవ్వగలదని ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి వాగ్దానం చేశారు.

రాజేంద్ర స్మారక ఫిలిం కమిటీ కార్యదర్శి రవీంద్రవర్మ ఈ సమాచారాన్ని తెలిపారు. వీరు ఈమధ్య కేంద్ర సమాచార ప్రసార శాఖ కాస్టింగ్ శాఖమంత్రితో శ్రీమతి ఇందిరాగాంధిని గూడా కలిశారు. వీరుగూడా చిత్ర నిర్మాణంలో సాంకేతిక సహాయాన్ని ఇప్పించుటకు వాగ్దానం చేశారు.

రాజేంద్రప్రసాదుపై చిత్ర నిర్మాణానికి రు. 5 లక్షలు కాగలదని అంచనా వేయబడింది.

వైదిక ధర్మ ప్రచార సమితి ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 12

వైదిక ధర్మ ప్రచార సమితి యొక్క ఎన్నికలు 4 ఏప్రిల్ నాడు చగనలాలు విజయ వర్గీయ గృహమున పండిత వీరభద్రరావు అధ్యక్షతన జరిగినవి. అధ్యక్షులు పండిత వీరభద్రరావు వందేమాతరం ఉపాధ్యక్షులు, యం. మల్లన్న డి. లక్ష్మీనరసయ్య, మంత్రి హరిశంకర విద్యార్థి ఉపమంత్రి కె. శంకరయ్య ఆర్య, కాంతి కుమార్ కొరటు కర్. కోశాధ్యక్షులు చగనలాలు విజయ వర్గీయ వేద ప్రచార అధిష్టాత వేదవ్యాస ఆర్య అంతరంగసభ్యులు, యం. సత్యనారాయణ ఆర్య రాజేంద్రప్రసాదు మిశ్ర జగదీశు అవుల యాదగిరి పూరణమల్ అగ్రవాల్ తొకుల భర్తయ్య బి. శ్రీశైలం.

రేవుడాక్ కార్మికులకు తాత్కాలిక సహాయం

కలకత్తా, ఏప్రిల్ 12

గతవారం ఇక్కడ సమావేశమైన రేవుమరియుడాక్ కార్మికుల వేజ్ బోర్డు అన్నిరకాల రేవు మరియుడాక్ కార్మికులకు రు. 7-80పైసల తాత్కాలిక సహాయంగా ఇవ్వాలని సిఫారసు చేసింది. ఈ తాత్కాలిక సహాయ ప్రతిపాదన భారత ప్రభుత్వ ఆమోదానికై నివేదించబడింది.

కాంగ్రెసు అధ్యక్షులు కామరాజు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ నిన్న ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రిని కలిసి 45 నిముషాలు మాట్లాడారు. వీరు సరిహద్దు పరిస్థితి చర్చించినట్లు తెలుస్తున్నది.



హైదరాబాద్-ఎ

బుధవారం ఏప్రిల్ 14

405.4 మీ ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: రామదాసు కీర్తనలు, 6-55 సూక్తిముక్తావళి అందమహాభాగవతము, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తి పాటలు), 7-30 కె. వి. నారాయణస్వామి, 7-45 గులాం జాఫర్ ఖాన్; సారంగి, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం: కె. వి. కె. మోహన్‌రాజు, 8-30 కమలా రామన్, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము, 1-30 అమీర్ ఖాన్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-20కుమార్ గంధర్వ,2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వర్తమానాంశము, 6-20 హైదరాబాద్ బి వలె,7-00 తె-వా, 7-15 హైదరాబాదు బి వలె, 7-30 చిత్రకథలము, 8-00 నాటిక (సుదామనుండి రిలే), 8-30 హైదరాబాద్ బి వలె, 9-00 అం-వా, 9-15 ఇ-వా, 9-45 గులాం జాఫర్ ఖాన్: సారంగి, 10-00నవరస ఉర్దూ లో కార్యక్రమము, 10-30 అ-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (హైదరాబాద్‌మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ

(హైదరాబాదు మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 1-40 హైదరాబాద్ ఎ వలె, 2-01 మారెళ్ల శేషరావు: వయొలిన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము,7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-30 కనకదాసుల నాల్గవ శత వార్షికోత్సవము 8-50 హైదరాబాద్ ఎ వలె, 9-30 హైదరాబాదు ఎ వలె, 9-45 కనకదాసుల నాల్గవ శత వార్షికోత్సవ సంగీత కచేరి (బెంగుళూరు నుండి రిలే), 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 బెంగుళూరు వలె.

విజయవాడ

357.1 మీ ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని. (హైద్రాబాదునుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం - కదంబ కార్యక్రమం, 7-30 నేతిలిలా రామమోహన్, 8-00అం-వా, 8-15లలిత సంగీతం (హైదరాబాద్‌నుండి రిలే), 8-30 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము, 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వర్తమానాంశము (హైదరాబాద్ నుండి రిలే), 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సరస వినోదిని, 7-45 మైథిలీ శరణ్ గుప్త 'భారత భారతి. ప్రసంగము (హిందీ), 7-55 విరామ సంగీతము, 8-00నాటిక, 8-30 ఫిల్మ్ సంగీతం, 8-45 వాద్య బృందము, 9-00అం-వా,9-25 విరామ సంగీతం, 9-45 కనకదాసుల చతుర. 10-30 అం-వా, 10-35 బెంగుళూరు వలె.

కొలమానానికి క్రొత్త పరికరం?

హేగ్, ఏప్రిల్ 12

నెదర్లాండ్స్ అన్నిరంగాలలోనూ శతకోటిగమిస్తున్నది. ఇటీవలనే కొత్త పరికరం ఒకటి వెలువడింది. డచ్ రేడియో కంపెనీవారు తయారు చేసిన యీ పరికరం సాయంతో తక్కువ ప్రవాహవేగంగల ట్రాన్సుఫార్మార్‌లు చౌక్ కాయిల్స్, తదితర వస్తువుల లక్షణాలను సరిగ్గా అంచనా వేయవచ్చును. ఈ పరికరాన్ని 'హెల్విడి' అంటారు. దీనిలో వాక్యూమ్ ట్యూబ్ వోల్టా మీటర్, అమ్మీటర్, జీరో ఇండికేటర్ కూడా దీనిలో పొదగబడి వుంటాయి.

ఎక్కువలు, తక్కువలు సరిగ్గా నులువుగా చదివేందుకు అనువుగా ఈ యంత్రాన్ని కనుగొన్నారు. సులభముగా అర్థమయ్యే స్కేలు ను కూడా అమర్చటం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానకు సంబంధిస్తూ, అంచనాలకు సరిగాఅందని ఇతర కొలమానాలను యీ పరికరం చక్కగా పరిష్కారము చేసింది. ఒకే స్విచ్‌ని నొక్కటముతో యెన్నో అంశాల కొలతలు దీనివలన సుసాధ్యమే. యాంత్రిక జగత్తులో తరచు వినిపించే 'క్యూ' అంశం అనే దానిని కూడా యీ పరికరం కొలక వేయగలదు. అందుకుఅనువుగా స్కేలు నొక్కదానిని యేర్పరచటం జరిగింది. ఇది వర్క్‌షాపులకు, విద్యాసంస్థలకు ఎంతగానో ఉపకరిస్తుంది.

భువనగిరిలో ఆంజనేయ స్వామి జయంతి

భువనగిరి, ఏప్రిల్ 12

భువనగిరి గంజ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయములో సంస్థి శ్రీ విశ్వవసునామ సం॥ చైత్ర శు 15 గురువారం ది. 15-4-65 రోజున భక్తవిరాంజనేయ స్వామి జయంత్యుత్సవము ప్రతి సంవత్సరము రీతిగా జరుగును (స్వ.వి)

జొంబాయి పోర్టు ట్రస్టు లాభసాటి నిర్వహణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

జొంబాయి పోర్టుట్రస్టు 1963-64 లో నికరంగా రు. 150.71లు లాభం ఆర్జించిందని పోర్టు పరిపాలనా నివేదికలో చెల్లించబడింది.

పోర్టుట్రస్టు రిజర్వు నిధులందు 1963-64 సంవత్సరాంతానికి రు .31.01 కోట్లు ఉంది.

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీసు

సెంట్రల్ రైల్వే యొక్క సికింద్రాబాద్ డివిజన్‌లోగల బొగ్గు మాడికను విక్రయించుటకై 17-4-1965 తేదీ వరకు ఒంటి గంటవరకు వేర్వేరు సీల్డు టెండర్లను డివిజనల్ సూపరింటెండెంటు (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ కోరుచున్నారు.

1. 1-1-1965 నుండి 31-12-65 వరకు కాంట్రాక్టు నడుపుటకై
2. 31-12-65వరకు పేరుకొనిపోయిన స్టాక్ కై (పశ్చిమడివిజన్‌లోది)

మిగతా వివరములు ఒక్కొక్కటి రు. 2 ఖరీదునేసే టెండర్ ఫారములు డివిజనల్ ఇంజనీర్స్ సికింద్రాబాద్‌నుండి 15-4-65 వరకు ఒంటి గంటవరకు స్వయముగా వచ్చి పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీసు

ఈ దిగువ పనులకై 27 ఏప్రిల్ 1965 వరకు ఒంటి గంటవరకు పర్సంటేజి ప్రాతిపదికపై నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	పని అందాజా విలువ	చెల్లించవలసిన డిపాజిటు: సెక్యూరిటీ డిపాజిట్	ఎర్నెస్టు మనీ	పనిపూర్తి చేయవలసిన కాలం
1. కాజీపేట-I టైప్ క్వార్టర్ల 16 యూనిట్ల నిర్మాణం.	రు. 60000/-	రు. 800/-	రు. 1200/-	వర్షాకాలం కలుపుకొని 6 నెలలు
2. లాలాగూడా-II టైప్ మల్టీ స్టోరీడ్ క్వార్టర్లు 16 యూనిట్లను మెకానికల్ ఎలక్ట్రికల్ ఎస్ అండ్ టి మరియు పర్సనల్ డిపార్టుమెంట్ వారికై నిర్మించుట.	108000/-	515/-	2060/-	వర్షాకాలం కలుపుకొని 10 నెలలు
3. 8 అకిషనల్ చిన్న లూప్స్ 2 యూనిట్లు రెండవ టైపీ ఒకటవ టైప్ క్వార్టర్లు ఐదు యూనిట్లు మరియు రిలేయింగ్ వాల్ మౌలాలి ట్రాన్సిట్ యార్డువద్ద నిర్మించుట.	68000/-	340/-	1360/-	4 నెలలు
4. లాలాగూడా- టైప్ I మల్టీ స్టోరీడ్ క్వార్టర్ల 32 యూనిట్లను ఎలక్ట్రికల్ మెకానికల్ స్టోర్స్ శాఖలకై నిర్మించుట.	120000/-	600/-	2400/-	వర్షాకాలం కలుపుకొని 10 నెలలు
5. హైదరాబాద్- టైప్ I మల్టీ స్టోరీడ్ క్వార్టర్ల 32 యూనిట్లను ఆపరేటింగ్ కమర్షియల్ ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ల నాల్గవ తరగతి ఉద్యోగులకై నిర్మించుట.	20000/-	600/-	2400/-	10 నెలలు

మిగతా వివరములు మరియు టెండరు ఫారములు ఒక్కొక్కటి రు. 2 ఖరీదుచేసే డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌నుండి పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే

ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు

టెండర్ నోటీసు

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్) ఈ దిగువ పనులకై సీల్డు టెండర్లు కోరుచున్నారు. 19-5-1965 తేదీ పగలు ఒంటిగంట వరకు టెండర్లు స్వీకరింపబడి అదేరోజు పగలు 3-00 గంటలకు అవి విప్పబడుతాయి.

క్రమ సంఖ్య	వివరాలు	టెండర్ నెం.	ఎర్నెస్టుమనీ
1.	సికింద్రాబాద్ లాలాగూడా వద్ద ఐఆర్ ఎస్ ఇటి స్కూలులో ఒక ప్యాసెంజరులిఫ్టు నిర్వహణ మరియు పరఫరా స్థాపన కమిషనింగ్.	ఎస్‌సి/ఎల్/టి/ఐ/ఎస్‌బి/65	రు. 945/-

ఒక్కొక్కదానికి రు 5/- నగదు లేక మనిఆర్డరు ద్వారా చెల్లించి (పోస్టు ఖర్చులు కలుపుకొని) టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. ఈ డబ్బు తిరిగి వాపస్ ఇవ్వబడదు. 18-5-65 పగలు ఒంటిగంట వరకు డివిజనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌నుండి టెండర్ ఫారముల పొందవచ్చు.

సెంట్రల్ రైల్వే - టెండర్ నోటీస్

ఈదిగువ పనులకై 4-5-1965 పగలు 1-00 గం. వరకు పర్సంటేజ్ ప్రాతిపదికమీద నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

		చెల్లించవలసిన డిపాజిట్: అంచనా విలువ	సెక్యూరిటీ ఖరీదు	డిపాజిట్ పైకం	పనిపూర్తి చేయవలసిన కాలం
1.	కాజీపేట - గూడ్స్ యార్డు రిమాడలింగ్ - 6 S.W. క్యాబిన్లు మరియు మూడు గ్రౌండ్ ఫ్రేములు సెం. జి.ఎం (డబ్ల్యు) ఇబిఆర్/7551 నిర్మాణం.	రు. 2,40,000/-	రు. 1,200/-	రు. 4,800/-	4 నెలలు

మిగతా వివరములు రు. 2/- విలువచేసే టెండరు ఫారములు డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌నుండి పొందవచ్చు.







రైల్వేలు ఉత్కృష్ట జాతీయ వ్యవస్థగా విలసిల్లుతున్నవి; ఇక ముందు కూడా అట్లే విలసిల్ల గలవు.

—జవహర్‌లాల్ నెహ్రూ

INDIAN RAILWAYS

జాతికి 112 సంవత్సరాల సేవ

3,000 కోట్ల రూపాయలను మించిన మూలధనంతో, సాలీనా 630 కోట్ల రూపాయలకు పైబడిన రాబడితో, భారత రైల్వేలు దేశం యొక్క జాతీయం చేయబడిన పెద్ద వ్యవస్థగా ఉంటూ, 12 లక్షల 70 వేల మంది స్త్రీ పురుషులకు ఉపాధి చూపుతున్నవి. 57,000 కిలో మీటర్ల మేర దేశంలో నలుమూలలా వ్యాపించి, అవి, ప్రపంచంలో ఒకే యాజమాన్యం క్రిందగల పెద్ద రైలు రవాణా వ్యవస్థలలో రెండవ స్థానం ఆక్రమించుకొని ఉన్నవి. అల్లి బిల్లిగా అల్లుకొన్న బ్రహ్మాండమైన రైలు మార్గాలపై ప్రతిదినం 50 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణం చేస్తున్నారు, విలువైన 5 లక్షల మెట్రిక్ టన్నుల సరకు రవాణా అవుతున్నది. ఇతోధిక సౌభాగ్యవంతమైన భావి భారత దేశానికి అభిముఖంగా సాగే మన యాత్రలో, దేశం యొక్క జీవనాడులైన భారత రైల్వేలు అగ్రగాములుగా ఉన్నవి.

భారత రైల్వేలు

వ్యక్తులను సేవించి, జాతి నిర్మాణం చేస్తున్నవి.

RF-TEL-65

విద్యావంతులకు అదర్శవంతమైన చిత్రం, మహిళలోకానికే ప్రోత్సాహకమైన కథా సంవిధానం.....

రాజరాజేశ్వరి ఫిలిమ్ కంపెనీ వారి:

చదువుకున్న భార్య



దర్శకత్వం: కె. బి. నాగభూషణం సంగీతం: అశ్వత్థామ

తా: శాంతారావు, కృష్ణకుమారి, జగ్గయ్య, శాంతి, నాగయ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, చలం, శారద, పేకేటి శివరాం.

ప్రభాత్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

మరియు రాజరాజేశ్వరి వరంగల్ — వెంకటలక్ష్మి ఖమ్మంమెట్ — రోజ్ టాకీస్ కరీంనగర్

ఈద్ ముబారక్

దేవికర్మాన్:

గంగా కి లహరేం

(ఈస్ట్‌మన్ కలర్)

తా: ధర్మేంద్ర — సావిత్రి

తా: కిషోర్‌కుమార్, కుమ్‌కుమ్, వజీర్‌హుస్సేన్, రెహమాన్,

లేవ మహత్తర వారం!

జమ్‌ఖండ్ — (పర్‌కందిపన్ను) హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

నేడే చూడండి!

మాధవి పాడక్షన్స్

పాండవ వనవాసము

దర్శకత్వం: K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సాగర్ — హైదరాబాద్ ప్యారడైజ్ — సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: ప్రతిరోజు 2 ఆటలు:

—వాణి రిలీజ్.

ఈద్ ముబారక్

హార్దీప్ ప్రొడక్షన్స్:

జాన్వర్

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత: హార్దీప్. దర్శకత్వం: భప్పీ సోని. సంగీతం: శంకర్ జైకిషన్

తా: రెహమాన్, శ్యామ, రాజేంద్రనాథ్, మధుమతి, అచల్ సహదేవ్, పృథ్వీరాజ్.

దిల్షాద్ — హైదరాబాద్ అలంకార్ — సికింద్రాబాద్

నేడు, రేపు, 15వ తేది వరకు ప్రతిరోజు 4 ఆటలు:
మ॥ 12-15, 3-15, 6-15, 9-30

అడ్వాన్స్ బుకింగ్: మ॥ 11-00 నుండి 1-00 వరకు.

మరియు ప్రకాష్ — గుల్బర్గా. లక్ష్మి — నాందేడ్ —దిల్‌షాద్ రిలీజ్.

కరీంనగర్ తహసిల్ ఆఫీసుల స్థితి

హైదరాబాదు, ఏప్రిల్ 12

కరీంనగర్ జిల్లాలోని తహసిల్ అర్.డి.ఓ. కార్యాలయములో విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ సౌకర్యం లేనందున ప్రజలు ఇబ్బందిపడవలసివస్తున్నదని శాసన సభ్యుడు శ్రీ రాజారాం వాపోతున్నారు.

తహసిల్ కార్యాలయాలు ఏడింటిలో ఆరు కార్యాలయాలు ప్రభుత్వ భవనాలలో ఉన్నవనీ, ఈ కార్యాలయాలన్నింటికీ విద్యుచ్ఛక్తి టెలిఫోన్ సౌకర్యము కల్పించిన ప్రజలకు యెంతో మేలుచేకూరగలదని ఆయన తమ లేఖలో సూచించారు.

కల్వ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్

ఫోన్. నెం. 42252

12-4-1965

	రు.	న.	రు.	న.
తెల్లజొన్నలు	68	--	72	--
చట్టి జొన్నలు	62	--	64	--
పచ్చజొన్నలు	54	--	58	--
మొక్కజొన్నలు			46	--
పసుపు	90	--	118	--
కందులు పెద్దవి	84	--	92	--
" యెర్రవి	78	--	80	--
పెసలు	90	--	92	--
మినుములు	65	--	68	--
శనగలు	117	--	118	--
ఉలవలు	51	--	52	--
బెల్లము	88	--	88	--
మిర్చి	150	--	195	--
ఆముదాలు	72	--	75	--
చింతపండు	180	--	172	--
ఉల్లిగడ్డ	8	--	11	--
బన్సీగోధుమలు	125	--	138	--
ఎర్రగోధుమలు	88	--	89	--
మక్కగోధుమలు	88	--	94	--
నువ్వులు	140	--	184	--
కుసుమలు	70	--	71	--
ఆవాలుదొడ్డువి			132	--
పత్తి గింజలు	46	--	48	--
ఇలాతిపల్లు పెం	180	--	188	--
పెద్దకందిపప్పు	121	--	115	--
చిన్న కందిపప్పు	105	--	107	--
మినుపపప్పు	85	--	89	--
పెసరపప్పు	115	--	123	--
సెనగపప్పు			145	--
నిరిసెనగపప్పు			98	--
ధనియాలు	150	--	165	--
మెంతులు			66	--
ఎల్లిగడ్డ	50	--	88	--
పల్లిమానె			22	--
సన్నఅవాలు	165	--		
చట్టి జొన్నలు	57	--	59	--
ఎర్ర జొన్నలు			89	--
మక్కజొన్నలు			45	--
లాతిపల్లు చి.	70	--	100	--
తవుడు	24	--	75	
నోమ	70	--	80	--
ఉలవలు	49	--	50	--
కైదలు			64	--
పల్లికాయలు			94	--
అనుములు	68	--		
కల్నివిలు తెల్లవి	26	--	68	--
ముదాలు			74	--
వేరుశనగపిండి			85	--
యెరండి పిండి			20	--
మెంతులు			68	--

మంచినీటి సరఫరా ఇబ్బందులు తొలిగేనా?

అవసరాల పరిశీలనకు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

(గోల్కొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 13

సికింద్రాబాదు-నగర వాసులకు వచ్చే జూన్ నాటి. నీటి సరఫరా చేస్తామని శాసనసభలో నేడు వాగ్దానం ఎడమాపులవటేదేనని మా విలేఖరి చేసిన దర్యాప్తు వల్ల తెలియవచ్చింది.

16 వ తేదీ సికింద్రాబాదులో నీటి సరఫరా విషయం చర్చించటానికి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేకంగా సమావేశమవుతుంది.

సికింద్రాబాదులో 50 వేల మందికి సరిపోయేమంచినీరు అందజేసే ఏర్పాట్లు ప్రస్తుతం వున్నాయి ఇపుడు రోజుకు 8 లక్షల గ్యాలన్‌లు సరఫరా చేస్తున్నారు. కాని నేడు నగరజనాభా 18 లక్షలకు పెరగటం ప్రస్తుతఏర్పాట్లు ఎంతమాత్రమూ సరిపోవటం లేదు.

ప్రస్తుత ఏర్పాట్లుకూడా లోపభూయిష్టంగా వుంటూ వచ్చాయి. మన దేశంలోకల్లా పెద్దదైన 88 లక్షల గ్యాలన్ల రిజర్వాయరుమారేడుపల్లిలో వున్నా అది పిల్లంగా వుండటంవల్ల ఎత్తు ప్రాంతాలైన బోయగుడా తూర్పు మారేడ్‌పల్లి, వెంకటాపురం కాలనీలకు నీరు అందకుండా అక్కడి ప్రజలు చాలా అవస్థపడుతూవచ్చారు. కాని మారేడ్‌పల్లిలో నే ప్రస్తుతమున్న రిజర్వాయరుకన్నా ఎత్తుగా 2 లక్షల గ్యాలన్‌ల రిజర్వాయరు నిర్మించటం వల్ల ఈ ఎత్తుగా వున్న ప్రాంతాలకు నీరు సరఫరాచేసే సమస్య కొంతవరకూ తీరింది. అయినా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా సీతాఫలమండి ప్రాంతంలో నీరు సరిగా అందకపోవటం, ఎక్కువ కాలం నీరు సరఫరాకాకపోవటులాంటి సమస్యలు సమస్యలుగానే నిలిచిపోయాయి.

మంజీరావధకం జూన్ నాటికి పూర్తి అవుతుందని, అప్పటికి నీరు సరఫరా చేయగలమని ప్రభుత్వం అంటున్నా అక్కడనుంచి సికింద్రాబాదు నగరానికి నీరు తీసుకొని రావల్సిన పైపులైను సికింద్రాబాదు వరకూ వేయలేదు. ఏ కూకట్‌పల్లి ప్రాంతంవరకో వేయబడిందని తెలుస్తుంది. ఇంకా రెండుమూడు మైళ్ళదూరం ఈ లైనువేయటం జూన్ నాటికి పూర్తికావటమంటే అనుమానాస్పదమైన విషయంగానే వుంది.

ఒకవేళ అంతవని పూర్తి అయి, సికింద్రాబాదువరకూ నీళ్ళు వచ్చినా, ఇప్పటికన్నా రెండురెట్లు అంటే 60 లక్షలు-ఎక్కువగా సరఫరా అయ్యే నీటిని కొనిపోవటానికి ప్రస్తుతమున్న మెయిన్ లైన్‌లు, గొట్టాలు చాలవని వాటన్నిటినీ పూర్తిగా మార్చివేస్తే తప్ప 60లక్షల గ్యాలన్లనీటిని సరఫరా చేయటం వీలు కాదని అంటున్నారు.

ఇదంతా మార్పు చేయాలంటే 58 లక్షలవుతుందని ఇంజనీరు అంచనా వేశారు. ఇందులో కొంత భాగాన్ని ఇదివరకే కేంద్రం అప్పుగా ఇవ్వటం, ఆ మేరకు పథకం పూర్తికావటం జరిగింది. ఇంకా మిగిలిన పథకం కేంద్రం మంజూరుకోసం ఎదురు చూస్తుంది.

ఈ లెక్కన జూన్‌లో నీళ్ళు లభిస్తాయా అన్నది అనుమానమే.

16వ తేదీన కార్పొరేషన్ సమావేశం ఏం చేస్తుందో వేచి చూడాల్సి వుంది.

అగ్నిప్రమాదంలో ముగ్గురి మృతి

హైదరాబాదు, ఏప్రిల్ 12

వరంగల్ జిల్లా నర్సంపేటలో గత గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో తల్లి ఆమె కొడుకు కూతురు ముగ్గురూ కాలి చనిపోయారు. కిరసనాయిల్ దీపంనుండి ఇల్లు అంటుకున్నదని తెలుస్తున్నది. తల్లి కూతురు కాలిన బొబ్బలకు లోనయి నర్సంపేట ఆస్పత్రిలో మరణించారు. పిల్లవాడు ఆస్పత్రికి తీసుకొని వెళ్ళుతుండగా అసువులు బాశాడు.

ఉస్మానియా యూనివర్సిటీ టీచర్సుఅసోసియేషన్ ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 12

ఉస్మానియా యూనివర్సిటీ టీచర్ల అసోసియేషన్ ఎన్నికలు నేడు సాయంత్రము సుల్తాన్ బజారులోని ఐ.ఎం.ఏ హాలులో జరిగి ఈ దిగువ కార్యకర్తలు ఎన్నికైనారు:

ఉస్మానియా ఆర్టు సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఆర్. సి. ప్రకాశర్మ (అధ్యక్షులు), హైదరాబాద్ సాయంకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. రాజగోపాల్ (ఉపాధ్యక్షులు) నిజాం కాలేజి లెక్చరర్ శ్రీ వి. నారాయణ కరన్ రెడ్డి (కార్యదర్శి), విద్యాకళాశాల లెక్చరర్ శ్రీ ఎం.ఎన్. దేశపాండే, సైఫాబాదు కాలేజి లెక్చరర్ ఖుజీబుద్దీన్ (సంయుక్త కార్యదర్శులు) సికింద్రాబాద్ కాలేజి లెక్చరర్ షబీర్ అహ్మద్ (కోశాధిపతి).

దివాన్ దేవిడి ఫర్ద

18-4-65 ఆదివారం

ఉ॥ 10-0 గం॥ వేలం

పెద్ద మొత్తములో గల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, జి.కె. షీట్స్ బరన్ పిమ్స్, పాబాద్‌రాళ్ళు, విప్పతీయబడిన భవనముల నిర్మాణపు వస్తువులు పర్నిచర్, ప్రాకరీ, డ్యూరీలు సైకిళ్ళు, వంకాలు, ఎలక్ట్రిక్ పెడరల్ డిస్టిల్డు వాటర్ మేకింగ్ మిషన్, మరియు ఒక వాన్‌గార్డు మోటార్ కార్, మోడల్ 1949 మంచిస్థితిలో ఉన్నది మరియు అనేక గృహోపయోగకరమైన వస్తువులు గలవు.

17-4-65 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దివాన్ దేవిడి, హైదరాబాద్-2. ఆంధ్ర. ఫోన్: 44111.

విజయా వారి అద్వితీయ పౌరాణిక చిత్రం

సత్యహరిశ్చంద్ర

దర్శక నిర్మాత

కె.వి. రెడ్డి, B.Sc (HONS)

22-4-65 గురువారం గొప్ప విడుదల

అశోక్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

మరియు మార్కండేయ వరంగల్ — మోహన్ నిజామాబాద్ — సుందర్ ఖమ్మంమెట్టు

—విజయ రిలీజ్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

చిట్ టెండర్ నోటీసు

ఈ దిగువ సదవారించిన పనికి పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కాంట్రాక్టర్లు ప్రముఖ కంపెనీల నుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పని పేరు	పనియొక్క అంచనా విలువ	ధరావతు పైకం	టెండరు డాక్యుమెంటుల విలువ సేల్సుటాక్సుతో సహా (తిరిగి చెల్లించబడదు)	పని పూర్తి చేయు సమయం
1.	టర్బో ఆల్టర్నేటర్ టర్బైనియన్ హౌస్ మరియు హీటరుచే మొదలగు వాటిసూపరస్ట్రక్చరు ఫవుండేషన్ నిర్మాణం రామగుండం పవర్ స్టేషన్ ఎక్స్‌టెన్షన్ స్కీం "బి" స్టేషను యూనిట్-1, 62.5. ఎం.డబ్ల్యు. సెట్‌కు పూర్తి ఇటుక కాపీ ఆర్. సి. సి. మరియు ఫేబ్రికేటెడ్ స్టీలుతో వుండవలెను.	12.60 లక్షలు	31,500	76.50	12 నెలలు
2.	రామగుండం పవరుస్టేషన్ ఎక్స్‌టెన్షన్ స్కీం "బి" స్టేషన్ యూనిట్-1, 62.5 ఎం.డబ్ల్యు. సెట్‌కు అనెక్సరీలు అన్నిటితో సర్క్యులేటింగు వాటరు మరియు సర్క్యులేటింగు వాటరు పంపు హౌస్ కొరకు ఆర్. సి. సి. కాండ్యూట్సు నిర్మాణం.	8 లక్షలు	20 వేలు	40.80	9 నెలలు

1. కాంట్రాక్టుఫారం K 2 లో వుండవలెను.
2. టెండర్లు దిగువ సంతకము చేసినవారికి తమ కార్యాలయము నెం. 5-9-259 కింగ్‌కోటిరోడ్డు, హైదరాబాద్-1 నందు 20-5-65 నాడు సాయంకాలం 3-00 వరకు తీసికొనబడి అదేరోజున సాయంకాలము 4-00 గం॥ లకు దిగువసంతకము చేసినవారితో గాని లేక వారి ప్రతినిధితో గాని, టెండరుదార్లు లేక వారితో అమోదించబడిన ఎజెంట్లఎదుట తెరువబడును.
3. టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకము చేసిన వారి కార్యాలయంలో 4-5-65 నుండి అది పనిచేయు సమయమున దరఖాస్తుతో పొందవచ్చును.
4. ఉద్దేశ్యమున్న టెండరుదార్లు దరఖాస్తులో కావలసిన టెండరు డాక్యుమెంటులకు "సూపరింటెండింగు ఇంజనీరు రామగుండం థర్మల్ స్కీం, రామగుండం, కరీంనగరుజిల్లా ఆంధ్రప్రదేశ్" పేరున ప్రత్యేక ట్రెజరీ చలాను లేక స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాదు లేక స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాల యొక్క క్రాస్డు డిమాండు డ్రాఫ్టును పైన పేర్కొన్న టెండరు షెడ్యూలు విలువకొరకు పంపవలెను.
5. ఒకసారి చెల్లించిన టెండరు విలువ ఎట్టి పరిస్థితులలోను తిరిగి చెల్లించబడదు.
6. టెండరుఫారములు రిజిష్టర్డు పోస్టులో పంపదలచిన రు. 5/- మని యార్డరు ద్వారా ప్రతిటెండరుకు అధికముగా పంపవలెను.
7. పైన ఉదహరించిన ధరావతుపైకం "ది సూపరింటెండింగు ఇంజనీరు రామగుండం థర్మల్ స్కీం, రామగుండం, కరీంనగరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పేర స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాదు లేక స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాల యొక్క క్రాస్డు డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను.

(సం) కె. వి. శ్రీనివాసరావు
చీఫ్ ఇంజనీర్ (సివిలు)
ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు హైదరాబాదు-1.

నవయుగ.



బందమామవారి

దొరికితే దొంగలు

దర్శకుడు: పి. సుబ్రహ్మణ్యం సంగీతం: కె. వెంకటేశ్వరరావు

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 5-45, 9-30.



టాబూమూవీస్

తేనెమనసులు

(ఈస్ట్‌మన్ కలర్ చిత్రం)

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు × నిర్మాత: C. సుందరం × శ్రీ ఫిలిమ్స్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్ — వరంగల్ పిక్చర్ పాలెస్ — నిజామాబాద్

16-4-65 శుక్రవారం సంయుక్త విడుదల

విశ్వశాంతి పిక్చర్స్:

మారని మనసులు

(తెలుగు)

తారలు: కళ్యాణ్‌కుమార్, దేవిక, నంబియార్.

నిర్మాత: విశ్వేశ్వరరావు దర్శకుడు: శ్రీధర్

రాహత్ ముషీరాబాద్, హైదరాబాద్ — రీగల్ ఖైరతాబాద్, హైదరాబాద్

—వాణి రిలీజ్

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press. Hyderabad(A)